# ప్రాణదాత

- సగ్గు రాజయ్య



శివరామయ్యకు అరవై సంవత్సరాలు పైబడ్డాయి. ఆయన బిల్డింగ్ ఎక్కితే నాచారం చెరువు కనబడుతుంది. చెరువును చూడగానే తన గుండె చెరువవుతుంది. తన ఊహ తెలుస్తున్నప్పుడు ఉన్న చెరువు వేరు. ఇప్పుడున్న చెరువు వేరు! ఇప్పుడున్న చెరువు పైనుండి వచ్చే డ్రైనేజి నీటితో నిండిపోయింది. అప్పుడు ఇంటికి దగ్గిర ఉన్న మట్టి దిబ్బ మీదనుండి చూస్తే చెరువు పక్కనున్న పెద్ద మసీదు ఇళ్ల మధ్యలో అయి అసలు కనిపించడంలేదు. ముల్లాల ప్రార్థనలు వినబడతాయి. చెరువు చుట్టు జనావాసాలు వెలిశాయి. చెరువు క్రింద అప్పుడు కనబడే పచ్చటి వరి పొలాలు ఇప్పుడు కనబడవు.

పొలాలకు బదులుగా కాంక్రీటు జంగిల్ పెరిగింది. చెరువునిండా మురుగు డ్రైనేజి నీటితో దోమలు స్థిరనివాసమేర్పరుచుకున్నాయి. సాయంత్రమవ్వగానే జనావాసాల పైబడి ఊపిరి పీల్చుకోనివ్వకుండా నోట్లోకి ముక్కులోకి జొరబడతాయి. ఒంటిమీద బట్టలు ఉన్నా, బట్టల పైనుండి రక్తాన్ని మజాగా జుర్రుకుంటాయి. వచ్చిన కొత్త చుట్టం మళ్లీ జన్మలో ఒకసారి ఈ

ప్రాంతానికి రావడానికి హడలెత్తిపోతాడు.

శివరామయ్య ఈజీచైర్‌లో కూర్చుండి తన చిన్న తనపు మధుర జ్ఞాపకాలలోకి వెళ్లిపొయ్యాడు. అప్పుడు సుమారు తనకు ఎనిమిదేళ్లు పైబడి ఉండవచ్చు. అందరికంటే చిన్నవాడని బడికి పంప లేదు. ఆడుకోవడానికి వెళుతున్నానని ఉదయాన్నే తిని బయటపడేవాడు. ఈత పండ్లు తినుకుంటూ, సావాసగాళ్లతో చెరువుగట్లెమ్మటి తిరిగేవాడు. తిరిగి తిరిగి సాయంత్రం ఇల్లు చేరేవాడు. మధ్యాహ్నం అన్నానికో, ఇంకా ఏ పనికో తన అవసరం వచ్చి అమ్మ కొండ కేకలు వేసినా వినిపించనంతటి దూరం వెళ్ళిపోయేవాడు.

ఓ సంవత్సరం ఎడతెరిపి లేని వర్షాలతో నాచారం చెరువునిండి, అలుగు ఎల్లి ఉప్పల చెరువు కూడా నిండిందని అనుకున్నారు. ధర్మారం చెంద్రయ్య అనే మధ్య వయస్కుడు చెరువులో స్నానం చేస్తూ మునిగిపోయాడు. బండమీద సబ్బు, బట్టలున్నాయి.

''చెరువులో స్నానానికి వెళ్లి నాచు చుట్టుకుని మరణించి ఉండవచ్చు'' అన్నారు. లారీ ట్యూబులో గాలినింపి దాన్ని చెరువు నీళ్ళ పై వేసి పొడవాటి కర్రతో చెరువంతా గాలించినా అతని శవం జాడ తెలియలేదు. మూడు రోజుల తర్వాత నీళ్ల మీద బోర్లా పడుకున్నట్లు నీటిపై తేలాడు. చేపలు ముఖాన్ని, చెవులను, కనుగ్రుడ్లను పీక్కుతి న్నాయని పెద్దవాళ్లు అనుకుంటుంటే విన్నా. తమ ను దగ్గరకు వెళ్లి చూడనివ్వలేదు. ఊరి కావలి కాడు ఇస్లాం. శవాన్ని బయటికి తీసి, పూరి పోలీసు ప టేలు గుడ్డి గంగోజి శవ పంచాయితి జరిపి బంధువులకు అప్పగించాడు. ఆ సంఘటన కళ్లకు కట్టినట్లుగా జ్ఞప్తికి ఉంది ఇప్పటికి!

నాచారం చెరువులో చేపలు ఎక్కువగా ఉండేవి! గాలంతో షికార్ చేసే వాళ్లలో ఆగయ్య మేటి అన వచ్చు. ఖాళీ చేపల సంచితో ఎప్పుడూ ఇంటికి తిరిగి వెళ్లడు! అతడి దగ్గిర వెదురు కర్రలకు దార ంతో కట్టిన గాలాలు, బెండ్లు ఉండేవి. బెండ్లు అంటే మూరెడు పొడవుండే నీటిపై తేలే కర్ర ముక్క. దాని మధ్యలో గజం గట్టి దారం కట్టి రెండవ కొసకు గాలం ఉంటుంది. ఆ గాలానికి ఎర పెట్టి ఆ కర్ర బెండును నీటిపై విడుస్తాడు. ఆ ఎరను చేప మ్రింగి నపుడు బెండు వంకర అవుతుంది. అప్పుడు చేప పడిందని తెలుసుకుని బెండు దారం గాలం నుండి చేపను విడదీస్తాడు. ఇది చేపలు పట్టడానికి ఆగయ్య ఉపయోగించే రెండవ పద్ధతి. ఈ పద్ధతి నాచు ఉండే నీళ్లలో బాగా పని చేస్తుందని చెప్పే వాడు.

అలాగ ఆగయ్య వెంబడి తిరిగి, అతడి గాలా లకు చేపలు పడుతూంటే, చప్పట్లు చరుస్తూ తను ఆనందించేవాడు.

ఓసారి చెరువుకు వెళ్లినపుడు తుపాకితో ఉన్న ఆజానుబాహులు కనిపించారు. వాళ్ల మాటల వల్ల తెలిసింది వాళ్లు తుపాకితో కొంగలను వేటాడటా నికి వచ్చారని, అది త్రినాట్‌త్రి తుపాకి అని కూడా అర్థమయింది..

''జాన్ ఇక్కణ్ణించి షూట్ చేస్తే బావుంటుందే మో'' కొంగలగుంపును చూస్తూ అన్నాడొకతను.

''లేదు డేవిడ్. ఇంకా దగ్గరగా వెళ్లాలి!''

''ఇంకా దగ్గిరగా వెళితే కొంగలు తుర్రుమంటా యేమో?''

''పరవాలేదు. మెల్లిగా వెళ్లు. భద్రం! గన్ పైకిలే పితే అవతల బట్టలు ఉతికేవాళ్లు, చేపలు పట్టేవాళ్లు చస్తారు,''

''నేను కొంగ కాళ్లకే కొడతాను. ఏం భయ పడకు''

అతను తన భుజానికి తుపాకి మడమానిచ్చి కం టితో గురి చూసి పేల్చాడు.

తనలో ఉత్కంఠత! ఎన్ని కొంగలు చస్తాయో చూద్దామని!

తుపాకి పేలిందే తడవుగా అరు చుకుంటూ కొంగలన్నీ లేచిపో యాయి. లేచిపోయే కొంగలను వాళ్లతో పాటుగా నోరు తెరచి పైకి చూచా. నేను వాళ్లు ఎక్కడికి వెళితే అక్కడికి వాళ్ల వెంటనే తిరుగుతూ ఉంటే, ''నీ పేరేమిటి బాబూ'' అంటూ అడిగారు.

''శివ!''

''మరి మా వెంట ఉంటావా?''

''ఆఁ''

వాళ్ల అసిస్టెంటుగా ఎటు వెళ్లితే అటే వెళ్లాను. వాళ్ల తుపాకి దెబ్బకు కొంగలు ఎట్లా పడతాయో చూడా లని ఉత్సాహంగా ఉన్నాడు. కాని నాచారం చెరువులో ఆ కోరిక నెరవే రలేదు. ''ఉప్పల్ చెరువుకు వస్తావా బాబూ!'' అంటూ అడిగారు. తనకు ఉప్పల్ చెరువు ఎక్కడుందో తెలి యదు. అయినా కొంగల వేట చూడాలనే ఉత్సాహం ఎక్కు వవుతూ వుంది.

''వస్తాను'' అని చెప్పాను అమా యకంగా.

మాయల మరాఠి వెంట నల్ల కుక్క నడిచినట్లుగా వాళ్ల వెంట వెళ్లాను.

మధ్య దారిలో ఒక తాటి చెట్టును చూసి, ''డేవిడ్ ఈ తాటి చెట్టును షూట్ చేద్దామా, బుల్లెట్ పవర్ ఎంత ఉందో తెలుస్తుంది!''

''ఒక అర్ధంగుళం హోల్ పడుతుందేమో!''

''సరే జాన్. చూడు.''

జాన్ తాటి చెట్టుకు గురి చూసి తుపాకి పేల్చాడు.

''డేవిడ్ వెళ్లి హోల్ క్లీన్ చేసి చూశాడు. అర్ధంగు ళంకు తక్కువే ఉంటుంది జాన్!'' చెప్పాడు.

ఇక మళ్లీ మొదలైంది మా ప్రయాణం!

''అదిగో ఉప్పల్ చెరువు వచ్చింది. తుంగ బాగా పెరిగి ఉంది. కొంగల గుంపులు కూడా చాలా ఉన్నాయి.''

తుంగ చాటు నుండి కొంగల గుంపులోకి పేల్చాడు. చెరువులో రెండు కొంగలు అరుస్తూ, రెక్కలు కొట్టుకుంటూ లేవడానికి ప్రయత్నం చేస్తూ లేవలేకపోతున్నాయి. ఒకతను వెళ్లి ఆ రెండు కొంగ లను తీసికువచ్చాడు. మిగతా కొంగలన్నీ భయంతో ఎగిరిపోయినవి. మళ్లీ కొంగలు ఆ చెరువు ఛాయలకే రాలేదు. మళ్లీ కొంగలు వస్తా యేమో అని ఎదురుచూశారు చాలసేపు. కొంగలు రాకపోయేసరికి ''అరె బాబూ, ఆ రెండు కొంగలను పట్టుకో ఇక వెళదాం'' అంటూ తన రెండు చేతులకు ఆ దెబ్బతిన్న కొంగలను పట్టిచ్చారు. ఒకటి అప్ప టికే చనిపోయింది. ఇంకోటి బాధతో రెక్కలు కొట్టు కుంటూంది. సాయంత్రం కావస్తోంది. ఉప్పల్ చెరువు నుండి నాచారం చెరువుకు వచ్చేసరికి చేతులు నొప్పి పుట్టసాగాయి. ఆ మాటే చెప్పాను వాళ్లతో. ''సరే ఇటివ్వు'' అంటూ రెండు కొంగల్ని ఒకతను తీసికుని, ఇంకో అతను నా చేతిలో పావలా బిళ్ళ పెట్టి వెళ్లిపో యారు. నేను కొంగలను పట్టుకు న్నందుకు వాళ్లు పావలా ఇస్తారనుకో లేదు. వాళ్లు కొంగలను వేటాడు తూంటే నేను సరదాగా చూస్తూ తిరి గాను. ఇంటికి వెళ్లి పావలా అమ్మ చేతిలో పెట్టాను. అమ్మ సంతోషిస్తుంద నుకున్నాను. అమ్మ నన్ను అక్కున చేర్చుకుని జలజలా కన్నీరు కార్చింది. ఆ కన్నీటి బొట్లు నా తల మీద పడ్డాయి.

ఓ సంవత్సరం ఎడతెరిపి లేని వర్షాలతో నాచారం చెరువు నిండి, అలుగు ఎల్లి ఉప్పల చెరువు కూడా నిండిందని అను కున్నారు. ధర్మారం చెంద్రయ్య అనే మధ్య వయ స్కుడు చెరు వులో స్నానం చేస్తూ మునిగిపో యాడు. బండ మీద సబ్బు, బట్టలున్నాయి.

''శివా! ఉదయం నుండి ఎక్కడికెళ్లా వురా. నిన్ను వెతకని చోటు లేదు. అందర్ని అడిగాను శివా కనిపించాడా అని. నీవు ఎక్కడికెళ్ళావో ఎవరూ చెప్పడం లేదు. నీవు ఇలా తిరిగితే లక్ష్మణ్ అన్నతో చెపుతాను.''

అమ్మ ఏడుపు చూసి తనక్కూడా ఏడ్పువచ్చింది. ఏడుస్తూనే చెప్పాడు. తుపాకీ వాళ్లసంగతి. ''వాళ్లు ఎవరో, ఎక్కణ్ణించి వచ్చారో, నీవు ఏమి తెలి యక వాళ్ల వెంట వెళితే, వాళ్లు నిన్ను చంపి చెరువులో పారేస్తే, నాకెవరు చెపుతారురా నీ సంగతి? నా కొడుకు నాకెక్కడ దొరుకుతాడు?'' ఏడుస్తూ అమ్మ అన్నది.

''అవును! ఆ కొంగల్ని చంపినట్లు తనను కూడా చంపితే, అమ్మ కనిపిస్తుందా తనకు? అమ్మా'' అంటూ పొగిలి, పొగిలి ఏడుస్తూ అమ్మ ఒడిలో ఒది గిపోయాడు.

''ఇంకెపుడూ అలా వెళ్లకేం! ఏం చెపుతున్నాను. శివా అమ్మ మాట వింటావు కదూ! వినకపోతే అన్నతో చెపుతాను'' అంది అనునయిస్తూ, బెదిరిస్తు న్నట్లుగా. కళ్ల తుడుచుకుంటూ సరే అన్నట్లుగా తలూపాడు తను. అమ్మ నాముంగురులను పైకి సరిచేస్తూ ప్రేమగా ముద్దెట్టుకుంది.

***

ఎండాకాలం వచ్చింది. నాచారం చెరువు ఎండి పోయింది. పెద్ద చింతచెట్టు కింద ఆడుకుంటున్న నాకు రామారావు కనిపించాడు. రామారావు మా నేస్తం. తన వయసే! ఎర్రగా బొద్దుగా ఉంటాడు.

''శివా! రారా చెరువుకు పోదాం!'' పిలిచాడు.



## టీవీ విలన్

మోడల్‌గా కెరీర్ స్టార్ట్ వేసిన సోనాలి మల్‌హోత్రా అతితక్కువ కాలంలో టివి నటిగా గుర్తింపు పొందింది. వరుసగా రెండు పెళ్ళిళ్ళు చేసుకుని వ్యక్తిగత జీవితంలో కూడా రికార్డ్ సాధించింది. హృతిక్ రోషన్ చెల్లెలు సునయనకి విడాకులిచ్చిన ఆషిష్‌ని రెండోపెళ్ళి చేసుకుంది. కోకోకోలా, లిమ్కా, బజాజ్, ఫెయిర్ అండ్ లవ్లీ యాడ్స్‌లో నటించింది. గ్లామర్ గర్ల్‌గా ముద్రపడిన సోనాలికి వరుసగా సహారా, స్టార్ టివి సీరియల్స్‌లో ఛాన్స్ వచ్చింది. 'మిలి' సీరియల్‌లో వేసిన నెగిటివ్ రోల్ ప్రేక్షకుల మెప్పును పొందింది. ప్రస్తుతం ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్న సోనాలికి వర్మ, లీలా బన్సాలి డైరెక్షన్‌లో నటించాలని కోరికట. స్కూల్లో చదివే రోజుల్లో హైకగా నటించిన అనుభవంతో, టివిల్లో లేడీ విలన్‌గా రాణిస్తోంది.

''ఎందుకురా చెరువుకు?''

''చెరువు ఎండిపోయింది. మోకాళ్ల లోతు నీళ్లున్నాయని చెబుతున్నారు. అందరూ చేపలు పడుతున్నారట''

''సరే వెళదాం పద మనం కూడా పడదాం.''

ఇద్దరం భుజాలమీద చేతులేసుకుని చెరువుకు వెళ్లాం.

చెరువంతా గోలగోలగా వుంది. బెస్తవాళ్లు వలలతో చేపలు పడుతున్నారు. చేపలు కాకుండా ఎండ్రకాయలు పడుతున్నారు. మరి కొందరు బట్టలు ఉతుకుతున్నారు. ఇంకా కొంతమంది మోకాలులోతు నీళ్లలో చేతులు పెట్టి చేపలను పట్టి గట్టుమీదకు విసరి వేస్తున్నారు. నీళ్లల్లో రంధ్రాలుంటాయని వాటిల్లో చేపలు దాక్కుంటాయని, చెయ్యి పెడితే దొరుకుతాయని ఒకావిడ చెప్పింది. తను వెంటనే షర్టు విప్పి గట్టు మీద పెట్టి నీళ్లలోకి దిగాడు. అప్పుడు రామారావు ఎక్కడ ఉన్నాడో కనపడలేదు. పిల్లలు భూమిని పట్టుకుని, బోర్లా పడుకుని కాళ్లు టపా టపా నీళ్లు చిమ్మేలాగ కొడుతున్నారు. అదే ఈత కొట్టడం అనుకున్నాడు. తను కూడా అలాగే కొడుతూ నీళ్ల అడుగున బొక్కలు వెతుకుతున్నాడు. ఒక బొక్క దొరకలేదు. ఒక చేప కూడా దొరకలేదు. అట్లాగ కొట్టడమే ఈత అనుకున్నాడు. నీళ్లలో కూర్చుండి, చేపల బొక్కలు వెతుకుతూ ఒక్కసారిగా నీళ్లల్లో పడిపోయాడు. నీళ్లలో పూర్తిగా మునిగిపోయి నీళ్లు మింగుతున్నాడు. కాళ్లు చేతులు కొట్టుకుంటున్నాడు. నిలదొక్కుకోలేకపోతున్నాడు. కాళ్లకు భూమి ఆధారం దొరికి ఎక్కడానికి ప్రయత్నించినపుడు నా తల నీళ్ల పైభాగానికి లేచి చుట్టూ బట్టలు ఉతుకుతున్న వారిని చేపలు పట్టే వారిని చూడగలుగుతున్నాడు. వెను వెంటనే కాలు జారి మునిగిపోతున్నా...ఎవరు రక్షిస్తారా అని చేతులు పైకెత్తాడు..మునుగుతూ తేలుతూ. ఎవరో తన రెండు చేతులు పట్టి పైకి లాగి భుజం మీద వేసికుని ఒడ్డున పడుకోబెట్టి కడుపు ఒత్తుతున్నారు. నోట్లోంచి నీళ్లు కక్కి కళ్లు తెరిచి చూశాడు.

''ఎందుకు బాబూ! ఈత రానిది చెరువుల్లోకి వస్తారు చెరువులో ఒక చోట మోకాలు లోతు నీళ్లుంటే, ఇంకో చోట మనిషి మునిగిపోయే నీళ్లుంటాయి. ఒరేయ్ శంఖూ....నే వేసిన వలను లాగి దులపరా, నేను వస్తున్నాను'' అంటూ అతను వెళ్లిపోయాడు. చుట్టూ జనం మూగి చూస్తున్నారు.

''పాపం! ఎవరి అబ్బాయో! చనిపోయేవాడే. పాపం బెస్తాయన దేవుడిలా వచ్చి పైకి లాగి రక్షించాడు.'' అందొక ముసలావిడ.

''కాదక్కా, చెరువు మొత్తం ఎండిపోయినప్పుడు నాచారం కుమ్మరివాళ్లు మట్టి తవ్వుకుని, కుండలు చెయ్యడానికి గాడిదల మీద మట్టి తీసికుపోతారు. ఆ బొందలో పడిపోయి ఉంటాడు.'' అంది ఇంకొకావిడ.

ఆవిడ చెప్పింది నిజమనిపించింది తనకి. కాళ్లకు గట్టు తగిలి జారిపోతోంది ఎక్కడానికి ప్రయత్నించినపుడు...

''చచ్చిపోయి నీ తల్లి కడుపున చిచ్చు పెట్టేవాడివి. ఈ కాలపుపిల్లలకు అదుపు లేదు. పోరా, ఇంటికిపో. దొరలా పచ్చ గడ్డిమీద పడుకున్నావు.'' అంటూ బెదిరించాడు గుబురు మీసాలాయన.

కొడతాడేమో! అనే భయంతో లేచి చొక్కా వెతుక్కుని చంకలో పెట్టుకుని ఇంటి దారి పట్టాడు. తడిసిన నిక్కరు, ఒళ్లంతా బురద నీళ్ల ఛాయలు, చంకలో చొక్కా చూసి అమ్మకు అర్థమైపోయింది....

''ఏమైందిరా బురదనీళ్లలో ఆడుకున్నావా? నీతో నాకు చేత కాదురా! ఆ లక్ష్మణ్ గాడికి చెబితే నీ రోగం కుదురుస్తాడు. గడిల్ స్కూల్లో వేయమని చెబుతాను. చిన్నోడివని ఊరుకుంటే నీవు చేతికి రాకుండా పోయేట్టున్నావు.'' అంటూ నాకు మంచి నీళ్ల స్నానం చేయించి వేరు బట్టలు వేసింది. (లక్ష్మణ్ మా అన్న.)

మరుసటిరోజు...

రంగమ్మ తమ ఇంటికి మూడో ఇంట్లో ఉంటుంది. కడవతో మంచినీళ్ల బాయి కెళుతూ ఆగింది. అమ్మ, తనూ వాకిట్లోనే ఉన్నాము.

''అత్తా! మీ చిన్న కొడుకును అదుపులో పెట్టుకో. నిన్న నాచారం చెరువులో చేపలు పడుతూ, కుమ్మరి వాళ్లు తవ్విన బొందలో పడి చచ్చిపోయేవాడు. బొందలో పడి చేతులు పైకి ఎత్తి క్రింద మీద అవుతూంటే బెస్తాయన తీసుకు వచ్చి గట్టు మీద వేశాడు. మీ అదృష్టం బాగుంది. ఇంకో నిమిషం అయితే చనిపోయేవాడే'' చెప్పింది రంగమ్మ.

''నీవెందుకు వెళ్లావమ్మా! చెరువుకు?'' అమ్మ అడిగింది.

''బట్టలు ఉతకడానికి అత్తా!'' ఆమె సమాధానం చెబుతూ వెళ్లిపోయింది.

భయంతో తన కాళ్లు వణకసాగాయి. నిన్న చెరువులో జరిగిన సంఘటన అమ్మతో చెప్పలేదు. అమ్మ తన వైపు కనుగ్రుడ్లు పెద్దవి చేసి చూసింది కోపంతో.

''నాకు తెలియదమ్మా. అక్కడ బొంద ఉందని! చేపలు వెతుకుతు వెతుకుతూ దాంట్లో పడిపోయానమ్మా. మునిగిపోతూంటే ఒకతను బయటికి తీశాడమ్మా'' భయంతో వణుకుతూ చెప్పాను.

''ఎక్కడికి వెళ్లవద్దు. ఇంటిదగ్గిరే ఉండాలంటే, నీవు ఉండడంలేదు. కన్ను మూసి తెరిచేలోగా ఎక్కడికో మాయమౌతావు లక్ష్మన్న రానీ, నీ వీపు చీరేయిస్తాను.'' అంది కోపంగా.

''అమ్మా..అన్నతో చెప్పొద్దమ్మా. ఇంకెప్పుడూ ఎక్కడికి వెళ్లనమ్మా'' వణుకుతూ కాళ్లు ఒకచోట పెట్టి కళ్లనీళ్లు కారుతూంటే చెప్పాడు.

అమ్మ కళ్లలో కూడ నీళ్లు తిరిగాయి.....

''ఇంకా చెప్పనులే, ఇంకోసారి ఎటూ వెళ్లద్దు. చెంపల మీదకు జారిన తన కళ్ల నీళ్లు తుడుస్తూ అంది.

అమ్మ వెన్నలాంటి హృదయం తల్చుకుని బావురుమని ఏడ్వాలనిపించింది. ఎన్ని తప్పులు చేసినా తననెప్పుడు కొట్టలేదు. ఆ అమ్మ ఇప్పుడు లేదు. చాలా ఏళ్లయింది తనను విడిచి. ఏ దూరతీరాలకు వెళ్లిందో! అప్రయత్నంగా కళ్లు చెమర్చాయి. కళ్లు తుండుతో తుడ్చుకున్నాడు.

అది గమనించిన కొడుకు యుగంధర్ ''నాన్నా... ఏడుస్తున్నావా?'' అన్నాడు,.

''ఔనురా, మా అమ్మ జ్ఞాపకానికి వచ్చింది'' అన్నాడు.

''ఇన్నేళ్ల తర్వాత కూడా మీ అమ్మ జ్ఞప్తికి వచ్చిందా నాన్నా!''

''ఎన్నేళ్ళైనా మా అమ్మంత మంచి అమ్మ లేదురా!''

''ఎవరి అమ్మ వాళ్లకు మంచిదే నాన్నా! అన్నట్లు రేపు రాంనగర్ చేపల మార్కెటుకు వెళ్దాం నాన్నా. చేపలు తినక చాలా రోజులైంది. ఉదయాన్నే నా బైక్ పై వెళ్దాం.''

''సరే బాబూ! వెళదాం.''

***

మరుసటి రోజు ఉదయం! రాంనగర్ చేపల మార్కెటు పూర్తి బిజీగా ఉంది. లారీలోంచి చేపల పార్సిళ్లు దింపుతున్నారు. దేశంలో ఉండే చేపల, రొయ్యల రకాలున్నాయి అక్కడ. శివరామయ్య గారు రెండు కిలోల కొరమీను చేపలు కొని కడగడానికి ఓ అమ్మాయికి ఇచ్చి నిలబడ్డారు. గంగపుత్ర సంఘం ప్రక్కన చెట్టుక్రింద కూర్చుని కడుగుతూంది. ఆమె ప్రక్కన ఓ స్టూలు మీద ఓ వృద్ధుడు కూర్చుని నింపాదిగా బీడి కాలుస్తున్నాడు. అతడికి సుమారు ఎనబ్బై అయిదేళ్లు పైబడి ఉండొచ్చు.

''తాతా షామిర్‌పేట చెరువులో పడి నలుగురు విద్యార్థులు చనిపోయారట''

అమ్మ వెన్నలాంటి హృదయం తల్చుకుని బావురుమని ఏడ్వాలనిపించింది. ఎన్ని తప్పులు చేసినా తననెప్పుడు కొట్టలేదు. ఆ అమ్మ ఇప్పుడు లేదు. చాలా ఏళ్లయింది తనను విడిచి. ఏ దూరతీరాలకు వెళ్లిందో! అప్రయత్నంగా కళ్లు చెమర్చాయి. కళ్లు తుండుతో తుడ్చుకున్నాడు.

''ఎట్లాగమ్మా! వాళ్లకు ఈత రాదా పాపం!!''

''వచ్చుట తాతా, కాలేజి కుర్రాళ్లట. ఈతకు లోపలికి వెళ్లారట. నాచు చుట్టుకుని బయటికి రాలేకపోయారట. పాపం ఆ తల్లుల కడుపులు కాలిపోయాయి కదా!''

''అయ్యయ్యో పాపం! పిలల్లకు ఏమి తెలియదమ్మా. నావయసులో కూడ ఇలాగే జరిగిందమ్మా. నాచారం చెరువులో చేపలు పడుతున్నాను. ఎనిమిదేళ్ల కుర్రాడు చేతిలో చేపలు పట్టడానికి వచ్చి కుమ్మరి వాళ్లు తవ్విన బొందలో పడి మునుగుతూ తేలుతూ నీళ్లు మింగుతున్నాడమ్మా. నేనే వాణ్ణి రక్షించానమ్మా. ఒడ్డున వేసి నీళ్లు కక్కించాక కళ్లు తెరిచి చూశాడు. పాపం అబ్బాయి ఎక్కడున్నాడో...'' అన్నాడు.

శివరామయ్యకు అతడి మాటలు విని మొదట మాట రాలేదు. ఒక నిమిషం తర్వాత తేరుకుని, ''అన్నా! ఆ అబ్బాయిని నేనే అన్నా, నిజంగా ఆ రోజు నాచారం చెరువులో నన్ను రక్షించకపోతే నేను ఈనాడు నీ ముందు నిలబడేవాణ్ణి కాదన్నా. నీవు నా ప్రాణదాత వన్నా! ఎన్ని జన్మలెత్తినా నీ రుణం తీర్చుకోలేనన్నా'' అన్నాడు గద్గదస్వరంతో... వృద్ధుడి రెండు చేతులు తన రెండు చేతులతో పట్టుకుని కృతజ్ఞతా పూర్వకంగా!

ఆ వృద్ధుడు ఈ హఠాత్ పరిణామానికి అవాక్కయ్యాడు. నోరు తెరచి శివరామయ్యను చూస్తుండిపోయాడు ఆశ్చర్యంగా.

★

